www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శనివారం | 26 అక్టోబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00

# సౌత్‌పై సెంట్రల్ వివక్ష



## గుజరాత్లో పటేల్ విగ్రహంలా హైదరాబాద్లో గాంధీ విగ్రహం

**తెలంగాణకే తలమానికంలా మూసీ పునరుజ్జీవం...బాపూఘాట్**

- హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అడ్డుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : మూసీపునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జా తీయ స్థాయిలో బాపూ ఘాట్ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరా బాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్ లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా.. అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరపున గొంతుక అసెంబ్లీలో మిగతా 2 లో..

## నవంబర్ నెలాఖరులోగా స్పోర్ట్స్ పాలసీ

- దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- స్పోర్ట్ యూనివర్సిటీ బిల్లు సత్వరమే రూపొందించాలి
- వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా చర్యలు

హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర క్రీడా విధానానికి (స్పోర్ట్స్ పాలసీ) సంబంధించిన తుది ముసాయిదా (ఫైనల్ డ్రాఫ్ట్)ను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. మనం రూపొందించే పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా ఉండాలని, అందుకు విస్తృత అధ్యయనం, నిపుణులు, క్రీడాకారులతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర స్పోర్ట్స్

## మాది ప్రజాస్వామ్య ప్రభుత్వం

**ఇక్కడ నియంతృత్వం ఉండదు**
**యుద్ధప్రాతిపదికన మెట్రోవిస్తరణ**



- అనుమతులు పొందినవారు ఇళ్లు కట్టుకోవచ్చు
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను మరింత ముందుకు తీసుకెళ్తాం
- గత ప్రభుత్వాల మాదిరి కాదు.. నియంతృత్వంగా వ్యవహరించం
- మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి తెలిపారు. తాను హైదరాబాద్లోనే పుట్టి పెరి గారని.. హైదరాబాద్ను ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమ ని చెప్పారు. నరెడ్కో ప్రాపర్టీ షోకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "తెలం గాణ ప్రగతిలో నరెడ్కో ఒక భాగం. మా ప్రభు త్వం నరెడ్కోకు అండగా ఉంటుంది. గతంలో ఉన్న అనుమతులను మా ప్రభుత్వం రద్దు చేయదు. క్రెడాయ్, ట్రెడ్కో, నరెడ్కో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేయండి. నెలకు ఒకసారైనా మీతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ నిర్మించింది. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ నిర్మిస్తున్నాం. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతున్నాం. ప్రపంచ స్థాయి స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ తీసుకొస్తున్నాం. నగరంలో మౌలికసదుపాయాల కల్పన కోసం రూ. 10వేల కోట్లు కేటాయించాం. మా ప్రభుత్వం వ్యాపార రంగానికి అండగా ఉంటుంది. మాది ప్రజాస్వామ్య ప్రభుత్వం. గత ప్రభుత్వాల మాదిరి కాదు" అని ఉత్తమ్ అన్నారు.

**అనుమతులుంటే ఎలాంటి ఇబ్బంది**

ఉండదు యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి తెలిపారు. తాను హైదరాబాద్ లోనే పుట్టి పెరిగారని.. హైదరాబాద్ను ప్రపంచ స్థాయి నగ రాల్లో ఒకటిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నరెడ్కో ప్రాపర్టీ షోకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రగతిలో నరెడ్కో ఒక భాగం. మా ప్రభుత్వం నరెడ్కోకు అండగా ఉంటుంది. గతంలో ఉన్న అనుమతులను మా ప్రభుత్వం రద్దు చేయదు. క్రెడాయ్, ట్రెడ్కో, నరెడ్కో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేయండి. నెలకు ఒకసారైనా మీతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ నిర్మించింది. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ నిర్మిస్తు న్నాం. నగరంలో మౌలికవసతుల కోసం రూ.10వేల కోట్లు కేటాయించమన్నారు.

## మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణం - బండి సంజయ్

- మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్ ఏ బీజేపీ
- మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలన్న బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం




హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్సేనని మండిపడ్డారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, మూసీ సుందరీకరణా? లేక, పునరుజ్జీవమా? అనేదానిపై స్పష్టత లేదన్నారు. గతంలో లక్షన్నర కోట్లు ఖర్చు అన్నారు... ఇప్పుడు ఆ మాట అనలేదంటున్నారు అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరిట డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

## తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నారన్న కేటీఆర్

- దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ చేయడం లేదని ప్రకటన చేయాలని సవాల్
- రూ.50 లక్షల బ్యాగుతో దొరికిన వ్యక్తిని దొంగ అనకుంటే ఏమంటారని ఎద్దేవా



హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర మంత్రులు, సొంత పార్టీ ఎమ్మెల్యేలు, తనతో సహా ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రుల ఫోన్లతో పాటు తన ఫోన్ ను ట్యాపింగ్ చేయడం లేదని సీఎం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.దమ్ముంటే ఆయన కెమెరాల ముందు లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. తాను కూడా సిద్ధమే అన్నారు. హైదరాబాద్‌లో ఏబీపీ సదరన్ కాన్క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. రేవంత్ రెడ్డి బాధ్యతాయుతమైన సీఎం పదవిలోకి వచ్చాక కూడా నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజాప్రతినిధిని కొనుగోలు చేసేందుకు రూ.50 లక్షల బ్యాగుతో పట్టుబడిన వ్యక్తిని దొంగ అనకుండా ఇంకేమని అంటారని ఎద్దేవా చేశారు. నాడు మండలి సభ్యులను కొనుగోలు చేసే ప్రయత్నం చేశాడు కాబట్టే ఆయనపై కేసు పెట్టాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పది నెలల కాలంలో అన్నింటా విఫలమైందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తామని చెప్పి... అమలు చేయలేకపోయారన్నారు.మరోవైపు, ఈ సదస్సుకు హాజరైన యువత... కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడింది.

## చంచల్‌గూడ జైలు నుంచి జానీ మాస్టర్ విడుదల

- లైంగిక ఆరోపణల కేసులో జానీ మాస్టర్ అరెస్ట్
- బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- జైలు నుంచి వెళుతుండగా మాట్లాడేందుకు ప్రయత్నించిన మీడియా ప్రతినిధులు



2 లో..

## మూసీ ప్రాంత ప్రజల కోసం అక్కడ ఉండేందుకు సిద్ధమేనన్న కిషన్ రెడ్డి

- హామీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం
- మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదన్న కిషన్ రెడ్డి

2



# నవంబర్ నెలాఖరులోగా స్పోర్ట్స్ పాలసీ



పాలసీపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అందుబాటులో ఉన్న క్రీడా వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, ఇప్పటికే ఉన్న స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్సను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అప్గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లు సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగమైన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (జఎఖఖా), యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించి పలు వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరిం చారు. అందులో చేయాల్సిన మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తన దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా అక్కడి కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా గుర్తించిన అంశాలను ముఖ్యమంత్రి తెలియజేశారు.. రెండు రోజుల క్రితం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి దక్షిణ కొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దక్షిణ కొరియా క్రీడా వర్సిటీతో పాటు క్రీడా రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ యూనివర్సిటీ అనసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మరో పది రోజుల్లోనే స్పోర్ట్స్ పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్ ను వెంటనే తయారు చేయాలన్నారు. వచ్చే రెండేళ్లలో నేషనల్ గేమ్స్ కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సంప్రదించాలని ముఖ్యమంత్రి అధికారులు ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ఉత్తమక్కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ( క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ఓఎస్టీ వేముల శ్రీనివాసులు, రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్‌పై సెంట్రల్ వివక్ష

మొదటిపేజీ తరువాయి ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కెసిఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# చంచల్‌గూడ జైలు నుంచి జానీ మాస్టర్ విడుదల

హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై అత్యాచార ఆరోపణలతో పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న జానీ మాస్టర్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. అతని బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ రోజు అనుకూలంగా తీర్పు చెప్పింది. దీంతో నిన్న సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. జైలు లోపలి నుంచి ఆయన కారులో బయటకు వచ్చారు. ఈ సమయంలో ఆయనను మీడియా పలకరించే ప్రయత్నం చేసింది. "సర్, ఏమైనా మాట్లాడుతారా?", "మాస్టర్ గారూ, దిగి మాట్లాడండి?" అని మీడియా ప్రతినిధులు అడిగారు. అయితే ఆయన కారులో నుంచే అందరికీ నమస్కారం పెట్టుకుంటూ వెళ్లిపోయారు.

# మూసీ ప్రాంత ప్రజల కోసం అక్కడ ఉండేందుకు సిద్ధమేనన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇందిరాపార్క్ వద్ద మూసీ ప్రాంతాల్లోని పేదల ఇళ్ల కూల్చివేతలను నిరసిస్తూ బీజేపీ అధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ... మూసీ పరీవాహక ప్రాంతంలో ఉంటున్న ప్రజల కోసం తాను అక్కడ ఉండేందుకు సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోందని, కానీ నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికీ శంకుస్థాపన చేయలేదన్నారు. కానీ దశాబ్దాలుగా నివసిస్తున్న వారి ఇళ్లను కూల్చివేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హామీల పేరుతో తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి, సోనియా, రాహుల్ గాంధీ మభ్యపెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ప్రజల ఇళ్లకు మార్కింగ్ చేసి భయపెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే దారిలో నడుస్తోందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ ఏళ్లగా అక్కడ ఉంటున్న వారి ఇళ్లను కూల్చివేస్తే ఊరుకునేది లేదన్నారు. రిటైనింగ్ వాల్‌తో సుందరీకరణ చేసుకోవాలని సూచించారు. మూసీ పక్కన ఉండలేకపోతున్నామని బాధితులు ఎవరైనా చెప్పారా? అని కిషన్ రెడ్డి నిలదీశారు.

# జీవన్ రెడ్డిని చూస్తే మనస్సు తరుక్కుపోతోంది



హైదరాబాద్,అక్టోబర్ 25 ( మెతుకు సీమ న్యూస్) : ఈ వయస్సులో జీవన్ రెడ్డిని చూస్తే మనస్సు తరుక్కుపోతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్య, తదనంతర పరిణామాలు, అధిష్ఠానానికి జీవన్ రెడ్డి లేఖ నేపథ్యంలో జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. జీవన్ రెడ్డి ఒంటరి కాదన్నారు. సమయం వచ్చినప్పుడు ఆయనకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిందన్నారు. కానీ ఇప్పుడు అడుగడుగునా కష్టాలు రావడం చూస్తే బాధేస్తోందన్నారు. నిన్న జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడిన సమయంలో చాలా ఆవేదన చెందారని, ఇది చూసి తాను చాలా బాధపడ్డానని జగ్గారెడ్డి అన్నారు. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని, ఏం మాట్లాడాలో తెలియడం లేదని, అందుకే ఏమీ మాట్లాడలేకపోతున్నామన్నారు. ఇబ్బందికర సమయంలో నేను అండగా ఉన్నానని చెప్పడానికే మాట్లాడాల్సి వచ్చిందన్నారు. తాను ఎవరినీ తప్పుపట్టడం లేదని... కానీ జీవన్ రెడ్డి మాత్రం ఒంటరి అని ఎవరూ భావించవద్దని స్పష్టం చేశారు. తామిద్దరం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటామని, కానీ తనను సంగారెడ్డిలో, జీవన్ రెడ్డిని జగిత్యాలలో ప్రజలు ఎందుకు ఓడించారో అర్థం కావడం లేదన్నారు. జీవన్ రెడ్డి అంశంపై అధిష్ఠానం దృష్టి సారించాలన్నారు.

# పేరుకే కొండాపూర్ మండలం మండలంలో లేని బ్యాంకులు








## కొండాపూర్ మండలం పై ప్రత్యేక కథనం

కొండాపూర్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండల కేంద్రం దినదిన అభివృద్ధి పథంలో నడుస్తూ ముందుకు వెళుతుంది. కొండాపూర్ మండలం నుంచి వేరే పట్టణాలకు వెళ్లి బట్టలు గాని తదితర సామాగ్రి కానీ కొనుక్కునే అవకాశాలు నేనే లేవు అన్ని కొండపూర్లో దొరుకుతాయి. కానీ బ్యాంకు సేవలు తప్ప, కొండాపూర్ గ్రామానికి నిత్యం మండలం పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం మరియు ప్రభుత్వ ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ ఆఫీసుల లో తమ పనుల కోసం వ్యవసాయ కార్యాలయంలో తమ తమ పనుల కోసం మండల కేంద్రంలో ఉన్నటువంటి మీ సేవలో యువకులు ప్రతి ఒక్కరు మీ సేవ ద్వారా తమ తమ పనులు సమస్యలు పరిష్కారం కోసం నిత్యం వస్తూ ఉంటారు. ఇక్కడ ఓటర్లు కూడా ఉన్నాయి షాప్స్ కూడా ఉన్నాయి . బెంగళూరు అయ్యంగార్ బేకరీ నుండి బ్యాంగిల్ స్టోర్ వరకు ఫర్టిలైజర్ షాపులు, అనేక షాపులు గోల్డ్ షాపులు కూడా కొండాపూర్ మండల కేంద్రంలో నెలకొన్నాయి. ఇలా దినదిన అభివృద్ధి పథకంలో దూసుకుపోతున్న కొండాపూర్ మండల కేంద్రంలో మాత్రం ఒక్క బ్యాంకు కూడా లేదు. దీంతో కొండాపూర్ మండల కేంద్రంలో అనంతసాగర్ తేర్పోల్ మల్కాపూర్ చింతల్ సంగారెడ్డిలో లో ఉన్నటువంటి బ్యాంకు లో తమ అకౌంట్ లో ఓపెన్ చేసి లావాదేవీలు జరిపిస్తున్నారు. కొండాపూర్ లో సుమారుగా 3 వేల నుండి 4, వేల మధ్యలో పాపులేషన్ ఉంది. అంతేకాక కొండాపూర్ చుట్టూ




గ్రామాలైనటువంటి గంగారం శివన్నగూడ మాందాపూర్ మాచేపల్లి మారేపల్లి అలియాబాద్ హరిదాస్పూర్ సీతారాంకుంట దొబ్బకుంట వంటి గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలందరూ కొండాపూర్ మండల కేంద్రంలో బ్యాంకులు ఏర్పాటు చేస్తే ఇక్కడ అకౌంట్ లో ఓపెన్ చేసుకొని తమ లావాదేవీలు జరిగే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో ఏ మండలం కి వెళ్లిన ప్రతి మండలంలో బ్యాంకులు ఉన్నాయి కానీ కొండాపూర్ మండల కేంద్రంలో మాత్రం




బ్యాంకులు లేవు దీని దృష్టిలో ఉంచుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గాని, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ గాని, ఇదే కాక వీలైతే ప్రైవేట్ బ్యాంకులు అయినటువంటి హెచ్డీఎఫ్సి యాక్సిస్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని కొండాపూర్ మండల కేంద్రంలోని ప్రజలు మరియు కొండాపూర్ చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు ద్వారా తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. కొండాపూర్ మండల కేంద్రంలో బ్యాంకులో ఏర్పాటు చేస్తే డ్వాక్రా సంఘాలు గాని ఇక్కడ వినియోగంలోకి తీసుకు రావచ్చు. పేరుకే కొండాపూర్ మండలం కాని మండలంలో బ్యాంకులో లేవు అని సిగ్గుచేటు అని మండల కేంద్రంలోని ప్రజలు మరి మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ కొండాపూర్ మండలాన్ని వెక్కిరిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా వెంటనే బ్యాంకు ప్రభుత్వ బ్యాంకులు మరియు వీలైతే ప్రైవేట్ బ్యాంకులైన సరే కొండాపూర్ మండలాన్ని గుర్తించి ఈ మండల కేంద్రంలో బ్యాంకులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఏటీఎం మిషన్లు కూడా ఏర్పాటు చేయాలని డిపాజిట్ మిషన్లు కూడా ఏర్పాటు చేయాలని కొండాపూర్ మండల కేంద్రంలోని ప్రజలు కొండాపూర్ చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏటీసీ (రెసిడెన్షియల్ ఐ టి ఐ లో దరఖాస్తులకు ఆహ్వానం



హత్నూర,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువకుల సాంకేతిక నైపుణ్యాలను మరింత మెరుగు పరిచి వారికి ఉద్యోగ- ఉపాధి అవకాశాలు పెంపొందించాలని టాటా టెక్నాలజీ లిమిటెడ్‌తో హత్నూరాలోని ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటీసీ కేంద్రాన్ని ప్రారంభం కానుందన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు నిర్దేశించిన ఆరు కోర్సుల్లో ప్రవేశాలను పొందవచ్చు. ఒక సంవత్సరం కాలం శిక్షణలో 1)మ్యానుఫ్యాక్షరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమోటివ్, 2) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానూఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్, 3) ఆర్టుఫిషియన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్, కోర్సులతో పాటు రెండేళ్ల కాలం శిక్షణ లో 1) బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ మెకానికల్,2) అడ్వాన్స్డ్ సీ ఎన్ సీ మెషినింగ్ టెక్నీషియన్,3) మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సులు ఉన్నాయి. ఇందులో చేరేవారు అక్టోబర్ 30 లోపు పదవ తరగతి పాసైన మెమో, టీ సీ, బోనాఫైడ్, కుల ధ్రువీకరణ, ఆధార్లతో హత్నూర ఐటీఐ లో నేరుగా కలిసి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

---

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి



హత్నూర,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : దళారులను నమ్మి మోసపోకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం హత్నూరం మండలంలోని కాసాల దౌల్తాబాద్ దేవులపల్లి హత్నూర నవాబ్పేట్, సిరిపుర తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సన్నవడ్లతో పాటు దొడ్డు వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటువంటి నిబంధనలు లేకుండా వచ్చిన ధాన్యమును తరుగు పేరిట తగ్గించకుండా వెంటనే కాంట పెట్టి తీసుకోవాలని కోరారు. రైతులకు ధాన్యం అమ్మిన పైసలను త్వరితగతిన అకౌంట్లో వేయాలని అందుకు ఆఫీసర్లు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, కాసాల రామ్ రెడ్డి, డైరెక్టర్లు రావులకోరి వెంకటేష్, బాగయ్య, దుర్గయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# తెల్లాపూర్ లో ఆరుం24 హొటల్ ప్రారంభించిన ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మా



రామచంద్రాపురం,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : కుటుంబ సభ్యులకు మంచి భోజనం అందించే ఆరుం24 హొటల్ను తెల్లాపూర్లో శుక్రవారం ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన, నాణ్యమైన, రుచికరమైన వంటకాలు కుటుంబ సభ్యులతో సేవించేందుకుగాను తెల్లాపూర్ ప్రాంతంలో ఆరుం24 పేరుతో హొటల్ ను నెలకొల్పడం జరిగిందని అన్నారు. మంచి రుచికరమైన భోజనం అందిస్తే వ్యాపారం అదే ముందుకు సాగుతుందని అన్నారు. హొటల్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెఫ్ విక్రమ్ సింహ, చెఫ్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

---

# ఈఎస్ఐలో కార్మికులకు జీతాలు వెంటనే అందించాలి


## - హాస్పిటల్ ముందు సిఐటియు ధర్నా



రామచంద్రాపురం,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం ఈఎస్ఐ హాస్పిటల్లో అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు నాయకులు నర్సింహారెడ్డి అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈఎస్ఐ కార్మికులకు జీతాలు అందించాలని ఈఎస్ఐ సూపరిండెంట్, డీసీఎల్ లో వినతి పత్రాలు ఇచ్చామని, ధర్నాలు నిర్వహించడం జరిగిందని అయినా కూడా జీతాలు ఇప్పటికీ రాలేదని అన్నారు. నాలుగు నెలలుగా జీతాలు లేకపోవడంతో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు, నిత్యవసర సరుకులు కొనుక్కోలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని అన్నారు. ఈఎస్ఐ కార్పొరేషన్ వాళ్లు కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సోమవారం వరకు జీతాలు రాకపోతే విధులను బహిష్కరించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై ఈఎస్ఐ సంబంధిత డాక్టర్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్న వేతన జీవులకు ప్రతినెలా జీతాలు రాకుంటే ఆవేదన ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కలెక్టర్ పట్టించుకుని కార్మికులకు వెంటనే జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, యాదయ్య, సాయిలు, లోక్ నాథ్ ,సంతోష, హంసమ్మ, పోచమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసిన దోషులు అరెస్ట్ చేసిన పోలీసులు






సదాశివపేట,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణ పరదిలో గల సిద్దాపూర్ లో ఈ నెల 21 సోమవారం నాడు ఉదయం 8:45 గంటలకు తాంబ్యా అనిల్ రాజ్ తల్లిదండ్రులు ధనలక్ష్మి, భర్త ధన్రాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాది ఇచ్చారు ఏమనగా తేదీ. 20/21-10.2024 నాటి మధ్య రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన కొడుకు తాంబే అనిల్ రాజ్ (27)వృత్తి స్కావెంజర్ పని. సిద్ధపూర్ కాలనీకి దగ్గర్లో ఉన్నటువంటి ప్రభుత్వ ఫారెస్ట్ నర్సరీ నందు పదునైన ఆయుధాలతో తన కొడుకును హత్య చేసినట్లుగా ఫిర్యాదు ఇవ్వగా, ఇట్టి విషయంలో సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ నేరం నెంబర్ 531/2024 U/S: 103 దీNS నందు కేసు నమోదు చేసి ప్రారంభించగా పరిశోదనలో భాగంగా అక్టోబర్ 25 నాడు నేరస్తులు A-1. మెత్రీ అజయ్ రాజ్ తండ్రి రాజ్ కుమార్, కులం: మేత్రి, వృత్తి: స్కావెంజర్ పని, నివాసం: H.No 502/76/3 సిద్దాపూర్ కాలనీ సదాశివ పేట్ పట్టణం, సంగారెడ్డి జిల్లా, Ph.No. 7569359288 తన తల్లిని 2022 సంవత్సరంలో మృతుడు అనిల్ రాజ్ అతని తమ్ముడు శ్రీకాంత్ రాజ్ వల్లనే చనిపోయిందనే ఉద్దేశంతో A-2. తాంబ్యా రాజేష్ తండ్రి రాంప్రసాద్(40), కులము: మేత్రీ, వృత్తి స్కావెంజర్ పని, నివాసము సిద్దాపూర్ సదాశిపేట పట్టణం తన కుటుంబం మృతుడు అనిల్ రాజు యొక్క కుటుంబం వలనే విడిపోయిందనే ద్వేషంతో ఇద్దరు కలిసి మృతుడు అనిల్ రాజును చంపాలనే ఉద్దేశంతో ఈ నెల ఆదివారం నాడు రాత్రి పేకాట ఆడదామని పథకం వేసి మృతుడు అనిల్ రాజ్ ను సిద్ధపూర్ కాలనీకి ఆనుకొని ఉన్నటువంటి ప్రభుత్వ నర్సరీ భూమిలో ఉన్నటువంటి రేకుల షెడ్డులోకి తీసుకెళ్లి పేకాట ఆడాక చివరగా మృతుడు అనిల్ రాజును, అజయ్ రాజ్ తన వెంట తెచ్చుకున్నటువంటి పదునైన కత్తితో పొడిచి చంపగా, నేరస్థుడు A-2 రాజేష్, అజయ్ రాజుకు సహాయ సహకారాలు అందించినట్లు కేసు నిర్ధారణ అయింది. ఇట్టి కేసును చేదించడంలో ముఖ్య పాత్ర పోషించిన సదాశివపేట పోలీస్ స్టేషన్ స్పెషల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎండి. జావిద్, అబ్జల్, కానిస్టేబుళ్లు బి. వెంకటేశం, హొంగార్డు వీరేశం, మరియు రమేష్ లు చాలా ప్రాముఖ్యత వహించినట్లు,ఈ సందర్భంగా వారిని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సంగారెడ్డి అప్రిషియేట్ చేసినట్లు సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపపారు . అరెస్టు చేసిన నేరస్థులను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరుగుతుందని తెలియజేశారు.

---

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలి

## - ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి





నారాయణఖేడ్,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గంలో భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు రోజువారి కూలీ చేసుకుంటే పూట గడవని స్థితిలో ఉన్న కార్మికులను కనీసం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. సంక్షేమ చట్టాలు ఉన్న ఎలాంటి గుర్తింపు కార్డులు లేక ఉపయోగించు కోలేని పరిస్థిలో కార్మికులకు ఉన్నారన్నారు. కార్మికులకు వెంటనే ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రత్యేక ప్యాకేజీ ప్రభుత్వం ప్రకటించాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధిని పెంచాలని అన్నారు. ప్రత్యేకంగా లేబర్ ఆఫీసర్ ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న లేబర్ కార్డులను వెంటనే ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా కార్మికులకు కనీసం రోజువారీ కూలీ వేతనాలు ఇచ్చే విధంగా లేబర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గోపాల్ సాయిలు లక్ష్మయ్య శ్రీనివాస్ రాములు తదితరులు పాల్గొన్నారు..

---

# హ్యాపీ హెల్త్ కేర్ మల్టి స్పెషాలిటీ క్లినిక్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్





సంగారెడ్డి,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణంలోని హ్యాపీ హెల్త్ కేర్ మల్టిస్పెషాలిటీ క్లినిక్‌ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి రొటీన్ డెంటల్ చెకప్ చేయించుకున్నారు. జీవితాన్ని సంపూర్ణంగా జీవించాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యం . ఉరుకుల పరుగుల జీవితంలో ముఖ్యంగా దంత ఆరోగ్యం చాల ముఖ్యం. ఈ సందర్భంగా డా. శిల్ప ముదిరాజ్ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువాతో సన్మానించారు. బిజీ షెడ్యూల్ లో క్లినిక్ రావడంపై డా.శిల్ప ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రామప్ప ,మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# సి సి రోడ్లు పనులు ప్రారంభం



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మండలం పరిధి షాపూర్ తండ లోని ప్రభుత్వం మంజూరు చేసిన 8లక్షలతో సిసీ రోడ్లు పనులను మాజీ ఉపసర్పంచ్ హాషం అలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మోతి బాయి తదితరులు పాల్గొన్నారు.